


జాతీయ

# వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 24-12-2024 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 201 పేజీలు: 4 వెల : రూ.7




6లో

## క్రిస్మస్ సంబరాలు

* చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
* క్రైస్తవులతో కిటకిటలాడుతున్న ప్రార్థనా మందిరాలు
* విద్యుద్దీపాలతో ముస్తాబైన చర్చీలు



## ఏసుక్రీస్తు ఆశీస్సులు...

# మనందరిపై ఉండాలి

* ఒకరితో ఒకరు శాంతి, సమభావంతో జీవించాలి * క్రిస్టియన్లకు బరియల్ గ్రౌండ్‌కు భూమి కేటాయిస్తాం * రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * ఘనంగా క్రిస్టియన్ హైటీ కార్యక్రమం *హాజరైన కలెక్టర్, జిల్లా అధికారులు * ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

**శ్రీకాకుళం, డిసెంబరు 23 (వార్త):** యేసు క్రీస్తు ఆశీస్సులు రాష్ట్రం, జిల్లాపై ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోడిరామమూర్తి స్టేడియం మైదానం సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ - 2024 కార్యక్రమానికి ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం క్రిస్టియన్ హైటీ కార్యక్రమన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. క్రిస్టియన్ సోదరులు బరియేల్ గ్రౌండ్ అడిగితే వారికి భూమి కేటాయించాలని అధికారులకు తెలియజేసి అవకాశం ఉంటే కాంపౌండ్ వాల్ కూడా నిర్మించాలని సూచించినట్లు చెప్పారు. పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని క్రిస్టియన్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాస్టర్లలో గ్రూపులు ఉండకూడదని చెప్పారు. అందరూ సమానంగా ఉండాలన్నారు. ఒకరితో ఒకరు శాంతి, సమాధానం, ప్రేమతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ క్రిస్టమస్ సందర్భంగా చర్చిల వద్ద భద్రత, పారిశుధ్యం, తాగునీరు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ల సమస్యలు దృష్టి సారిస్తామన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ మన పాపాలను పారద్రోలడానికి ప్రభువు ఎన్నో శ్రమలు అనుభవించారన్నారు. శాంతి, సమాధానాలతో అందరమూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ క్రిస్టియన్ల వేడుకలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాస్టర్ కృపానందం, పాస్టర్ కృపారావు, పాస్టర్ బాలరాజు, సూరాడ యేకబ్, డివిడిబి కుమార్(బోసుబాబు), శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, జిల్లాలోని ఆయా సంఘాలకు సంబంధించి పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.



## దేశం గర్వపడేలా సేవలందించండి

* కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్
* వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు ఎంపికైన 664 మందికి నియామక పత్రాలు
* ఉత్తరాంధ్ర నుంచి అత్యధిక మంది ఉద్యోగాలు సాధించడంపై హర్షం



7లో


## ఆసుపత్రిలో..

# దొంగలు

* ప్రభుత్వ వాహనాన్ని తుక్కుతుక్కు చేసి అమ్మేసిన వైనం * వసపలో ఓ దుకాణం వద్ద గుర్తించిన విడిభాగాలు * వైద్యులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కలమట



7లో



## బండెనక.. బండ్ఢీ

* హైవేపై నాలుగు కార్లు ఢీ
* బుడుమూరు సమీపంలో ఘటన

7లో



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆమె నేత్రాలు సజీవం

**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** ఆమె మరణించినా నేత్ర దానంతో సజీవంగా నిలిచింది.శ్రీకాకుళం బొంతవారి వీధిలో నివాసం ఉంటున్న అంధవరపు లక్ష్మణమ్మ(81)బ్రెయిన్ స్ట్రోక్ తో మృతిచెందారు. దీంతో ఆమె కుటుంబసభ్యులు తన నేత్రాలను మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రానికి దానం చేశారు. ఐ టెక్నీషియన్ పూతి సుజాత, సహాయకులు నంది ఉమాశంకర్ ద్వారా కార్నియా సేకరించి విశాఖలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. దాత కుటుంబసభ్యులను రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని కోరారు. నేత్రదానం చేయాలనుకునే వారు 7842699321 సెల్ నంబరుకు సంప్రదించాలని వారు సూచించారు.



# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### -కలెక్టర్ స్వప్నిల్‌దినకర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్వప్నిల్‌దినకర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ 77 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, ఉప కలెక్టర్లు లక్ష్మణమూర్తి, పద్మావతి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్వీ శ్రీధర్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

**కుష్ఠు వ్యాధి నివారణపై పోస్టర్ ఆవిష్కరణ**

కుష్ఠు వ్యాధిపై జనవరి 22 నుంచి ఫిబ్రవరి 22 వరకు సర్వే చేస్తారని డీఎంహెచ్‌వో డాక్టర్ బి.మీనాక్షి తెలిపారు. సర్వేకు వచ్చే ఆరోగ్య సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కుష్ఠు వ్యాధి నివారణపై పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఇన్‌చార్జి డీఆర్‌వో అప్పారావు, ఉప కలెక్టర్ పద్మావతి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, అదనపు డీఎంహెచ్‌వో తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు హత్య కుట్రధారులు సీదిరి అనుచరులే

### - ఎమ్మెల్యే శిరీష ఆరోపణ

**పలాస, డిసెంబర్ 23(వార్త):** మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఆయన చుట్టూ ఉన్న నలభైమంది వైసీపీ నాయకులే హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే శిరీష ఆరోపించారు. సోమవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పలాసలో కొండలను, గుట్టలను తొలిచివేసి అడ్డొచ్చిన వారిపై తప్పుడు కేసులు పెట్టింది అప్పలరాజేనని ఉద్ఘాటించారు. ఏ1 నుంచి ఏ 17 వరకు నిందితులకు ధన సహాయం అందించి హత్య రాజకీయాలకు పురుడు పోసింది సీదిరే అన్నారు. పలాసలో ఎక్కడ గొడవ జరిగినా మాజీ మంత్రిని రోడ్డు మీదుగా ఈడ్చుకొని పోలీసుస్టేషన్‌లో పెడతామని అప్పలరాజుతో పాటు ఆయన అనుచరులను హెచ్చరించారు. నాగరాజు హత్యకు కుట్ర ఉదంతంలో ఉన్నవారంతా మాజీ మంత్రి అనుచరులేనని, పలాసలో గొడవలు సృష్టించడానికి అప్పలరాజు యత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. పలాసలో ఏ ఒక్క టీడీపీ నాయకుడిపై గీత పడినా వైసీపీ నాయకులను లోపల వేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏపీటీపీ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్, సప్ప నవీన్, కుతుమ లక్ష్మణరావు, మల్ల శ్రీనివాసరావు, గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, గురిటి సూర్యనారాయణ, టంకాల రవిశంకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పవన్‌కళ్యాణ్ కృషి



**మెళియాపుట్టి, డిసెంబర్ 23(వార్త):** మారుమూల గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను తెలుసుకుని, నిధులు సైతం మంజూరు చేస్తున్న ఘనత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కే చెందుతుందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సలాన షణ్ముఖరావు అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని పలు గిరిజన ప్రాంతాలను ఆయన పర్యటించి గిరిజనాభివృద్ధికి అండగా నిలబడ్డారన్నారు.ఏజెన్సీలో రూ.105.33 కోట్లతో రహదారుల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ శంకుస్థాపన చేసిన సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని సూచన మేరకు సోమవారం మెళియాపుట్టిలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాల నిధులను పక్కదారి మళ్లించి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సవర రామ్మూర్తి, లక్ష్మీపురం కిరణ్, దుక్క బాలరాజు, సవలాపురం చంటి, ఈశ్వరరావు, ప్రశాంత్, పిట్టా హరికృష్ణ, సత్యనారాయణ, విజయ్, జన్ని కాంతారావు, రవి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గణిత అవధానం, మేధా సంపత్తి ప్రదర్శన



**మందస, డిసెంబర్ 23(వార్త):** మందసలోని సూర్యోదయ స్కూల్‌లో సోమవారం గణిత అవధాని మడ్డు తిరుపతిరావు తన ప్రతిభతో అందర్నీ ఆకట్టుకున్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతోపాటు శిష్యుడు బాలమేధావి ఉలాల నందు గణితంలో వివిధ అంశాల వారగణన, సమస్యా పూరణం, మనోసంకలనం, దత్తాంకం, మనో గుణకారం, ఘన మూలాలు, దత్త భిన్నాంకం, అంకెలుతో ఆటలు, మెమరీ గేమ్, సరస ప్రసంగం తదితర అంశాలపైన ప్రుచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. మేధా సంపత్తి ప్రదర్శనలో రాష్టాలు వాటి రాజధానులు, ముఖ్యమైన దేశాలు వాటి రాజధానులు, ఆంధ్రప్రదేశ్‌లోని నూతన జిల్లాలు, రాష్ట్ర మంత్రివర్గం, 30 పరమాణు మూలకాలు వాటి సాంకేతికాలు, జాతీయ జెండాలోని అశోకుని ధర్మ చక్రంలోని పూసలు ప్రత్యేకతలు, తెలుగు సంవత్సరాలపై అడిగిన ప్రశ్నలకు నందు చెప్పిన సమాధానాలు అబ్బురపర్చాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు గణితం పైన ఆసక్తికి దోహదపడతాయన్నారు. అనంతరం తిరుపతిరావును, నందును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసీదాసు, రవళి, మీనాక్షి, హేమలత, మీనా, ధర్మారావు, జయలక్ష్మి బెహరా, మంజు, రాజారావు, ధనరాజు, అశ్విని, భవానిగౌడ, మనీషా పాల్గొన్నారు.



## టీ20 పోటీల్లో బధిరుల జట్టు విజయం

**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** విశాఖ జోన్ వన్ పరిధిలో జరిగిన టీ 20 క్రికెట్ పోటీల్లో శ్రీకాకుళం బధిరుల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ గ్రీవెన్స్ హాల్‌లో ఆ జట్టు సభ్యులను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సోమవారం అభినందించారు. బధిర సంఘ జిల్లా అధ్యక్షులు ఎం.ఈశ్వరరావు, కార్యదర్శి ఏ.భాస్కరరావు సహా 14 మంది క్రీడాకారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. బధిరుల ప్రతిభను వెలికితీసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి



**మందస, డిసెంబర్ 23(వార్త):** మూఢనమ్మకాల నిర్మూలనకు బలమైన ఉద్యమం చేపట్టనున్నామని, ఆ దిశగానే మూఢనమ్మకాల సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి.నరేష్ జిల్లా పర్యటన సాగిందని ఆ సంఘ నాయకులు అన్నారు. నరేష్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారని, ప్రజల్లో ఉన్న మూఢ విశ్వాసాలు తొలగించి, శాస్త్రీయ భావన నెలకొల్పి ఒక ప్రత్యామ్నాయ సంస్కృతి తీసుకురావడం ఆయన పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నరేష్‌ను కలిసిన వారిలో అచ్యుత్ నగిరి కరుణాకర్, బోకర దుర్యోధన, పిట్ట జోగారావు, మామిడి కోదండరావు తదితరులు ఉన్నారు.

## గణిత పోటీల్లో వంగర విద్యార్థికి పదో ర్యాంక్



**వంగర, డిసెంబర్ 23(వార్త):** జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని సిక్కోలులో గణిత ఉపాధ్యాయ వేదిక నిర్వహించిన పోటీల్లో వంగర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బొడ్రోతు ప్రతాప్ 10వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని సోమవారం పలువురు అభినందించారు. హెచ్ఎం ముద్దాడ రమణమ్మ మాట్లాడుతూ ప్రతాప్ మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర జయకృష్ణ. గణిత ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

## నారన్నాయుడుకు నివాళులు

**వంగర, డిసెంబర్ 23(వార్త):** ఎం.సీతారాంపురంలో ఇటీవల మృతి చెందిన బలగ నారన్నాయుడుకు పలువురు నేతలు సోమవారం ఘన నివాళులర్పించారు. సోమవారం ఆయన పెద్ద కర్మ సందర్భంగా నారన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొత్స అప్పలనాయుడు, రాజాం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి, సీనియర్ జర్నలిస్ట్ మహేష్, దళిత బహుజన నాయకుడు ఎం.గణపతిరావు, బలగ సాయి. చిత్తిరి గంగులు, కాంబోతుల రవి. మురళి చిన్న, శ్రీరాములు, సింహాచలం, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ పరీక్షల ఫీజుకు 31 వరకు గడువు



**వంగర, డిసెంబర్ 23(వార్త):** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఓపెన్ స్కూల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఈనెల 31లోగా ఫీజు చెల్లించాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సూర జయకృష్ణ తెలిపారు. టెన్త్ విద్యార్థులు ఒక్కో సబ్జెక్టుకు రూ.100, ఇంటర్ విద్యార్థులు ఒక్కొక్క సబ్జెక్టుకు 150 రూపాయల చొప్పున పరీక్ష ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు. వంగర ఓపెన్ స్కూల్ సెంటర్లో ఇంటర్‌కు హెచ్ఈసీ, సీఈసీ కోర్సులు మాత్రమే ఉన్నాయని స్పష్టం చేశారు. సబ్జెక్టుకు రూ.25ల అపరాధ రుసుముతో జనవరి 1 నుంచి 4 వరకూ, రూ.50ల అపరాధ రుసుముతో జనవరి 5 నుంచి 8 వరకు, తత్కాల్ రుసుముతో జనవరి 9 నుంచి 10 వరకు చెల్లించడానికి గడువు ఉందని తెలిపారు. ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

**వంగర, డిసెంబర్ 23(వార్త):** వంగర మాస్టర్ మైండ్స్ హైస్కూల్, ఆర్‌సీఎం పాఠశాల, శివ్వాం ఎంపీపీ స్కూళ్లను ఎంఈవో వై.దుర్గారావు సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థుల బోధనా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట డీఆర్‌పీ, తారల్ కోఆర్డినేటర్ రామారావు ఉన్నారు.

## రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23(వార్త):** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని జడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ రెడ్డి కోరారు. చేతికి వచ్చిన పంటకు నష్టం వాటిల్లిందని, పంటల బీమా ప్రీమియం చెల్లించి ఉంటే పరిహారం అందేదన్నారు. తడిసిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరారు. పరదాలు ఉచితంగా అందివ్వాలన్నారు.

## అన్నదాతలపై కరుణ చూపాలి



**పలాస, డిసెంబర్ 23(వార్త):** అన్నదాతలపై కరుణ వాత్సల్యము చూపాలని వచ్చాయి శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్ అన్నారు. వ్యవసాయ దినోత్సవం సందర్భంగా శ్రీసత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురము విద్యార్థులు వ్యవసాయ ప్రక్రియను అద్భుతంగా కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్, మురళి, సాంబమూర్తి అర్చన, జగదీశ్వరి పాల్గొన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే శిరీష పరామర్శ



**మందస, డిసెంబర్ 23(వార్త):** హరిపురంలోని వెంకటబాలామణి జీడి ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సంఘటనా స్థలానికి సోమవారం చేరుకుని, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. యజమాని నల్ల యశ్వంత్ సంఘటనా వివరాలను ఆమెకు తెలిపారు. హరిపురంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురైన పోలేటి సాయిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, దాసరి తాతారావు, పుల్లా వాసుదేవు, లబ్బ రుద్రయ్య, బైరిశెట్టి గున్నయ్య. ముడుమించి నవీనకుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రైతులపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



**పలాస, డిసెంబర్ 23(వార్త):** రైతులపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడి, న్యాయం చేయాలని రైతు సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా (శ్రీకాకుళం) పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై స్థానిక రైతు, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టి, రైతు వ్యతిరేక నల్లచట్టాల జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు, కార్మిక సంఘాల నాయకులు సీహెచ్ వేణుగోపాల్, ఎన్.గణపతి, ఎం.రామారావు, జి.బాలకృష్ణ, ఎం.వినోద్‌కుమార్, టి.అజయ్‌కుమార్, పి.దుర్యోధన తదితరులు మాట్లాడుతూ మోదీ దొడ్డిదారిన నల్ల చట్టాలను అమలు చేస్తూ, రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. మోదీ ఇచ్చిన హామీ మేరకు రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతు అనుకూల విధానాలు అవలంభించి, రైతును, వ్యవసాయ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఢిల్లీ కేంద్రంగా మరో రైతు ఉద్యమం సాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు కె.బాలాజీరావు, అప్పయ్య, సీహెచ్ రవి, జి.గోవింద్, జగన్, పి.నాగేశ్వరరావు, కె.పురుషోత్తం, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటరమేష్‌కి 'మోస్ట్ అడ్మైర్డ్ అకడమిక్ అడ్వైజర్' అవార్డు





**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త) :** శ్రీకాకుళానికి చెందిన పి.వెంకట రమేష్‌కి ఆసియాటుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మకమైన "మోస్ట్ అడ్మైర్డ్ అకడమిక్ అడ్వైజర్" అవార్డును ప్రదానం చేసింది.

ఈనెల 21న హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్-2024 వేడుకలో ఈ అవార్డును ఆయనకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అందజేశారు. వెంకటరమేష్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా 6 రాష్ట్రాలలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యా సలహాదారుగా విద్యా రంగానికి గణనీయమైన కృషి చేశారు.

మన్యం జిల్లాలో మూడు గ్రామాలను దత్తత తీసుకున్నారు. 50 మందికి విద్యనందించడంలో సహాయం చేస్తున్నారు. దీంతో ఆయనకు ఈ అవార్డు దక్కింది.

ఈ వేడుకకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావుతో సహా ప్రముఖ ప్రముఖులు హాజరయ్యారు.

# వైద్యుల గైర్హాజరుపై ఎమ్మెల్యే శిరీష ఆగ్రహం

**-ఆకస్మిక తనిఖీలో బయటపడిన వైనం**

**-ఆరుగురు వైద్యులకు ఒక్కరే విధుల్లో**

**-కలెక్టర్, డీసీహెచ్‌కు ఫిర్యాదు**



**పలాస, డిసెంబర్ 23(వార్త):** ప్రజలకు వైద్య సేవలందించేందుకే సర్కారీ దవాఖానాలున్నాయని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. పలాసలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయానికి ఆరుగురు వైద్యులు విధుల్లో ఉండాల్సి ఉన్నప్పటికీ ఒక్కరే ఉండడంపై ఆమె మండిపడ్డారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో కినుకు వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. గత పాలకులు ఈ అంశంలో చూసి చూడనట్లుగా వ్యవహరించేవారని, ఆ పోకడలను ఇంకా కొనసాగిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, డీసీహెచ్ఎస్‌లకు ఆమె ఫోన్లో ఫిర్యాదు చేశారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరాలోచించాలి

**వంగర, డిసెంబర్ 23(వార్త):** దళితుల మధ్య చిచ్చుపెట్టి వర్గీకరణ, క్రిమీలేయర్ ముసుగులో బహుజనులకు రాజ్యాధికారం దూరం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని దళిత బహుజన జేఏసీ ఆరోపించింది. ఈ సందర్భంగా వారు సోమవారం కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు.

అనంతరం దళిత బహుజన జేఏసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మజ్జి గణపతి, దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.గణపతి రావు మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వైఖరికి నిరసనగా ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో నిరసన చేసిన సమత సైనిక దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దిగంబర కాంబ్లే,సమతా సైనిక దళ్ దక్షిణ భారత దేశ అధ్యక్షుడు రెంజర్ల రాజేష్‌ను అక్రమ అరెస్టు చేయడం దళిత బహుజనుల గొంతు నొక్కడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు చిత్రి గంగులు, అప్పలస్వామి, రామారావు, రాజు, సింహాచలం, శ్రీరాములు, అప్పన్న, చిన్న, సుందర్‌రావు, ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పారిశుధ్యం అధ్వానం

కోటబొమ్మాళి మండలంలోని విశ్వనాథపురంలో కాలువల్లో పూడిక తీయక పోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. కాలువలపై పలకలు లేకపోవడంతో చెత్తా చెదారం పేరుకుపోయింది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాల బారిన పడుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు సమస్యను పరిష్కరించి తమ ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.

–కోటబొమ్మాళి



# ఉపాధి హామీ పనులు వేగవంతం

**-గత ప్రభుత్వం వదిలేసిన పనులూ పూర్తి చేస్తాం**

**-సమస్యలు తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు**

**-రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు**





**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** బిల్లులు సకాలంలో చెల్లిస్తుండడంతో పనులు వేగవంతమవుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ, పల్లె పండుగ పనుల అమలుపై మంత్రి అచ్చెన్నాయుడు..జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో కలసి సమీక్ష చేపట్టారు. కలెక్టర్ తొలుత నియోజకవర్గాలు, మండలాల వారీగా చేపట్టిన పనులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసుక సమస్య లేదని, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తగిన చర్యలు చేపడతామన్నారు. సంబంధిత అధికారులు జీఎస్టీ, వెండర్‌పై వస్తున్న ఇబ్బందులు తెలిపారు.రానున్న మూడు నెలల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రాలు, రైతు భరోసా, హెల్త్ సెంటర్స్, సచివాలయ భవనాలకు సంబంధించి ఎంత ఖర్చయింది, పూర్తిస్థాయిలో నిర్మాణానికి కావాల్సిన నిధులు వివరాలు అందజేయాలన్నారు. ప్రతీ నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పరిశుభ్రతా కార్యక్రమం చేపట్టాలన్నారు.

సమావేశంలో శ్రీకాకుళం, నరసన్నపేట ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, డ్వామా పీడీ బి.సుధాకర్‌రావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ ఎం.శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జాన్ సుధాకర్, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రాణిమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాషా, పంచాయతీరాజ్ ఈఈలు రామకృష్ణ, సూర్యప్రకాష్, వివిధ శాఖల మండల స్థాయి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

**మందస, డిసెంబర్ 23(వార్త):** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం ఆమె మందస మండలంలోని భిన్నళమదనాపురం ప్రాంతంలో పొలాల్లో పడి ఉన్న వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తుపానుతో తాము పడుతున్న కష్టాలను ఆమెకు వివరించారు. చేతికి అందుతున్న సమయంలో పంట ఇలా నాశనమైందని వాపోయారు. రైతుల ఆవేదనను ఓపికతో విన్న శిరీష రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు అధైర్యపడవద్దని కోరారు. రైతులకు కావాల్సిన టార్పాలిన్లు రెవెన్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందన్నారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, నాయకులు ముడిమంచి నవీన్‌కుమార్, లబ్బ రుద్రయ్య, మార్పు మన్మథరావు, హరికృష్ణ తదితరులు ఉన్నారు.



# ఉద్దానంలో రైతులకు ఉపయోగపడే పరిశ్రమలు స్థాపించాలి

**మందస, డిసెంబర్ 23(వార్త):** రైతులకు ఉపయోగపడే పరిశ్రమలు ఉద్దానంలో స్థాపించాలని వివిధ గ్రామాల రైతులు కోరారు. ఈ మేరకు రైతుల సంఘం అధ్యక్షుడు కొమర వాసుదేవు, ఉపాధ్యక్షుడు లండ రామస్వామి ఆధ్వర్యంలో కలెక్టర్, పలాస రెవెన్యూ డివిజన్ ఆఫీసర్, మందస, వజ్రపుకొత్తూరు తహసీల్దార్లకు గ్రీవెన్స్‌లో వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌కు భూములు ఇవ్వడానికి తాము నిరాకరిస్తున్నారన్నారు. అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ఎయిర్‌పోర్టుకు మాత్రమే వ్యతిరేకమన్నారు. రైతులకు ఉపయోగపడే పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. చిన్న, సన్నకారు రైతులమని, తమ జీవనాధారం ఆ భూముల్లోనే ఉందన్నారు. ఈ తరుణంలో విమానాశ్రయ నిర్మాణం కోసం తమ భూములు తీసుకుంటే జీవనోపాధి పెద్ద ప్రమాదంగా మారనుందన్నారు. ప్రభుత్వం కార్గో విమానాశ్రయ నిర్మాణాన్ని విరమించాలని విన్నవించారు.

కార్యక్రమంలో పొట్టి ధర్మారావు, జోగి అప్పారావు, చిత్త గున్నయ్య, కూర్మారావు, తిర్రి రాజా రావు, సంతోష్, రామారావు, కూర్మా రావు, గున్నయ్య, తుంభనాథం, లోకనా థం, రైతులు, రైతు సంఘాల నాయ కులు పాల్గొన్నారు.



# పాణిగ్రాహి పోరాటపటిమను కొనసాగిద్దాం

**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** పాణిగ్రాహి అందించిన పోరాట పటిమే విప్లవ చైతన్యమై నేడు ప్రజలను కదిలిస్తోందని, అదే ఉద్యమాలను రగిలిస్తున్న చలనశీలత అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. శ్రీకాకుళం దరి పెద్దపాడు వానవానిపేటలో సుబ్బారావు పాణిగ్రాహి 55వ స్మారక బహిరంగసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నశెట్టి మాట్లాడుతూ విప్లవ కార్యకర్తలు, ప్రజా సంఘాలు, సాంస్కృతిక రంగ కార్యకర్తలు, కళాకారులు, కవులు ప్రజా పోరాటాల్లో కలిసి నడవడమే పాణిగ్రాహికి అందించే నిజమైన నివాళి అవుతుందన్నారు. విప్లవోద్యమంలో, విప్లవ సాంస్కృతికోద్యమంలో ఆయనొక మార్గదర్శిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ వర్తమాన ఉద్దానంలో పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాల పేరిట పాలకులు కార్పొరేట్ దోపిడీ శక్తులకు ఇక్కడి సంపదను దోచిపెట్టి, పచ్చని ఉద్దానంలో విధ్వంసానికి పాల్పడే కుట్రకు తెర తీశారని ఆరోపించారు. సోంపేట, కాకరపల్లి ప్రతిఘటనా పోరాట తెగువతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు పాణిగ్రాహి చిత్రపటానికి పూలమాల వేసి ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సభకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మార్పు మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. గొరకల బాలకృష్ణ, సవలాపురపు కృష్ణవేణి, పోతనపల్లి కుసుమ, సార జగన్, డి.అప్పారావు, బి.బాలు, యన్.నీలంరాజు, బి.భాస్కంరావు, డప్పు శ్రీను, ప్రసిద్ధ పాత్రికేయులు చింతాడ కృష్ణారావు, నానుబాల ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్, తంగివానిపేట, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఈ సభకు హాజరయ్యారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారుల ప్రదర్శనలు సభను ఉత్తేజపరిచాయి.





## జిల్లాలో పారా మిలిటరీ శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి

**పలాస, డిసెంబర్ 23(వార్త):** జిల్లాలో పారామిలిటరీ బలగాల శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా సైనిక సోదరులు సోమవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పారా మిలిటరీ కుటుంబసభ్యురాలైన పెద్దింటి నీలావతి మాట్లాడుతూ పారామిలిటరీ కార్యాలయం జిల్లాలో స్థాపిస్తే స్థానికంగా ఉన్న వేల పారామిలిటరీ కుటు స్థానిక యువతకు పారా మిలిటరీ విభాగాల్లో ఎంపికలు నిర్వహించవచ్చున్నారు. ఈ మేరకు కృషి చేస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పారా మిలిటరీ సైనికులు కొండల ఇంద్రతనయ, అందాల రామారావు, దున్న సీతారాం, పాపారావు తదితరులు పాల్గొన్నారు.


## 20గ్రామాల జీవనాధారాన్ని ధ్వంసం చేయొద్దు



**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** విమానాశ్రయం పేరిట మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని 20 గ్రామాల జీవనాధారాన్ని ధ్వంసం చేయొద్దని ఆ ప్రాంత రైతులు కోరారు. సోమవారం వారు శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అధికారులు నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో వినతిని అందజేశారు. ఉద్దానం తీరప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ద్వారా తమ జీవన మనుగడే ప్రశ్నార్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొబ్బరి, జీడి, మునగ, పనస వంటి పంటలపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నామని, సదరు భూమే తమకు జీవనాధారమన్నారు. ఈ భూముల్లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సంబంధించి ప్రయత్నాలను మొదలుపెట్టడం సరికాదని, వారి ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. బాధిత రైతుల పక్షాన 14 మంది ప్రతినిధులు దున్న రామారావు, తెప్పల ఢిల్లీ రావు (రాంపురం), పొట్టి ధర్మారావు, కొమర వాసుదేవరావు, గుంటి లోకనాథం,ఎన్. పరశురాం (ఎం.గంగువాడ) మామిడి తులసయ్య(బహాడపల్లి), లండ రామస్వామి, లండ ఈశ్వరరావు( వంకులూరు), సండుపల్లి దిలీప్ (సంతోషనగర్ ), జోగి ఈశ్వరావు ( మెట్టూరు ) బాధిత రైతాంగం పక్షాన 113 మంది సంతకా లతో ఉన్న రైతుల వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు అందజేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకెయంయస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ ప్రకాష్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సవలాపురపు కృష్ణవేణి, ప్రగతిశీల దళిత వేదిక జిల్లా కార్యదర్శి బి.బాలు బాధితుల పక్షాన నిలబడి జిల్లా అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు.

## వర్షం వస్తే రోడ్డంతా చిత్తడే..చిత్తడి

**పోలాకి, డిసెంబర్ 23(వార్త):** ఇదేదో మారుమూల ప్రాంతమైన గిరిజన గూడలో గల రోడ్డనుకుంటే పొరపాటే! మండల కేంద్రమైన పోలాకి విశ్వేశ్వర నగర్ 4వ లైన్ లోగల రోడ్డుది. వర్షం వస్తే ఆ కాలనీ వాసులు ఆందోళన చెందుతారు. వర్షం పడితే చాలు రోడ్డంతా చిత్తడిగా మారి నడకకు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఈ కాలనీలోని మెయిన్ రోడ్డుకు త్వరలో సీసీ రోడ్డు వేస్తామని స్థానిక నాయకులు గతంలో హామీ యిచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా ఇలాంటి రోడ్లకు మోక్షం లభిస్తుందని స్థానికులు ఆశపడుతున్నారు.









- నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించండి
- ఆర్ఐ రాంబాబు
- 'నారాయణ'లో ఘనంగా గణిత దినోత్సవం
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు



# గణిత మేధావి.. రామానుజన్




**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 23 (వార్త):** నగరంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ఐ రాంబాబు, కోఆర్డినేటర్ శ్రీధర్, అకాడమిక్ ప్రిన్సిపాల్ బెహరా భాస్కర్, అకాడమిక్ డీన్ రమణమూర్తి తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు గణితంపై చేసిన పలు ప్రదర్శనలను ఆర్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన పరిశోధనలు ఎందరికో ఆదర్శమన్నారు. రామానుజన్ యొక్క సహకారం సంక్లిష్ట విశ్లేషణ, సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణి, నిరంతర భిన్నాలు వంటి గణిత రంగాలకు విస్తరించిందన్నారు. 1914లో రామానుజన్ పై కోసం, అనంత శ్రేణి కోసం ఒక సూత్రాన్ని కనుగొన్నారని తెలిపారు. ఇది నేడు ఉపయోగించే అనేక అల్గారిథమ్‌లకు ఆధారమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనలను ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు.















జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం



## మేడం.. జీతాలు ఇప్పించండి

**పలాస, డిసెంబర్ 23 (వార్త):** జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని పలాస కిడ్నీ హాస్పిటల్ సిబ్బంది సోమవారం ఎమ్మెల్యే గౌతు శిరీష వద్ద మొరపెట్టుకున్నారు. వారంతా పలాస టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిపి తమ సమస్యలను వివరించారు. ఏడాది పూర్తయినా జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలే అందుకు కారణమని, ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అప్పటి ఇన్చార్జి మంత్రి సంతకం పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చిన కాపీల మీద లేదని, అందుకు తానేమీ చేయలేనని సమాధానం దాట వేశారు. ఈవిషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వీరస్వామి, మనీషా, సంధ్యారాణి, నందిని, రాజి తదితరులు ఉన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో స్వర్ణ భారతి విద్యార్థుల ప్రతిభ



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 (వార్త):** డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణ భారతి డిగ్రీ కాలేజ్ విద్యార్థిని వలపల హర్షిత ఎంపీసీఎస్ విభాగంలో 9.6 పాయింట్లు సాధించి ఇచ్ఛాపురం మండల, టౌన్ స్థాయిలో ఉత్తమ స్థానాన్ని కైవసం చేసుకుంది. 9.4 పాయింట్లు చల్లా లిఖిత, 9.0 పాయింట్లు వి.తనుజ, 8.8 పాయింట్లు చాట్ల శ్రావణి, యోగిత, కోమలికలు సాధించారు. వీరిని చైర్మన్ చాట్ల తులసి దాస్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ రాము, ప్రిన్సిపాల్ కే సందీప్, జూనియర్ ప్రిన్సిపాల్ జయప్రకాష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## సత్తా చాటిన ఆంధ్ర బాడీ బిల్డర్



**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 23 (వార్త):** నార్త్ బెంగాల్‌లో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన జూనియర్ జాతీయ శరీర సౌష్టవ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన 55 కిలోల విభాగంలో జాఫర్, 60 కిలోల విభాగంలో సతీష్ ప్రథమ స్థానంలో, 70కిలోల విభాగంలో దుర్గాప్రసాద్, 55 కిలోల విభాగంలో రాజేష్ ద్వితీయ స్థానంలో, 75 కిలోల విభాగంలో సాయి సిద్ధు తృతీయ స్థానంలో, 75కిలోల విభాగంలో గోపిచంద్, 65కిలోల విభాగంలో జయచంద్, మాస్టర్‌లో నూకరాజు నాల్గవ స్థానంలో నిలిచారు. వీరిని ఆంధ్రప్రదేశ్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, కార్యదర్శి వి.విజయకుమార్ అభినందించారు.

## నగరవాసులకు వినోదం అందించాలి

**శ్రీకాకుళం, డిసెంబర్ 23 (వార్త):** శ్రీకాకుళం నగర వాసులకు, చిన్నారులకు వినోదాన్ని అందించే ఎగ్జిబిషన్‌ను అందుబాటులో ఉంచడం అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని తుమ్మావీధిలో సోమవారం శ్రీ వెంకటేశ్వర ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యులకు, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా ధరలు ఉంచి వినోదాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నగరవాసులకు వినోదం, ఆటవిడుపు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని ఈ స్థితిలో ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అవసరం అన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వినోదం అందించేలా నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించడంతో పాటు సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని నిర్వాహకులకు సూచించారు. భవిష్యత్‌లో నగర వాసులకు వినోదం పంచి ఉల్లాసంగా ఉంచేందుకు పార్కులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణకు పూర్తిస్థాయిలో చేపడతామని చెప్పారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రవేశ ద్వారం యూరప్ సిటీను ఏర్పాటు చేశామని ఈఫిల్ టవర్, ఆఫ్ మూన్, పారెస్ సిటీతో చిన్నారులకు ఆకర్షించే, సెల్ఫీ షో, ఆటవస్తువులను, పరికరాలను, స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అరవల రవీంద్రతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్ దుర్గాప్రసాద్, గోపి, శ్రీనివాసరావు, విస్సు, తారక్ తదితరులు పాల్గొన్నారు.






# క్రిస్మస్ సంబరాలు



* చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
* క్రైస్తవులతో కిటకిటలాడుతున్న ప్రార్థనా మందిరాలు
* విద్యుద్దీపాలతో ముస్తాబైన చర్చిలు

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 23 (వార్త):** జిల్లావ్యాప్తంగా ఉన్న చర్చిల్లో క్రిస్మస్ సంబరాలు మిన్నంటాయి. చర్చిలన్నింటినీ రంగులరంగుల విద్దుద్దీపాలతో ముస్తాబు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. క్రైస్తవులతో ప్రార్థనా మందిరాలు కిటకిటలాడుతున్నాయి. ఉదయం ప్రార్థనలు, సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం నగరంలోని డగ్లస్ స్కూల్ క్యాంపస్ ఆవరణలో ఉన్న కీస్టోన్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చర్చిలో పాస్టర్ జోయిల్ శాం, హనా జోయిస్‌లు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్నారుల శాంతాక్లాజ్ వేషాధారణ, పలు నృత్య పోటీలు అలరించాయి.















# ఆసుపత్రిలో.. దొంగలు

* ప్రభుత్వ వాహనాన్ని తుక్కుతుక్కు చేసి అమ్మేసిన వైనం
* వసపలో ఓ దుకాణం వద్ద గుర్తించిన విడిభాగాలు
* వైద్యులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కలమట

**కొత్తూరు, డిసెంబర్ 23 (వార్త):** కొత్తూరు సామాజిక ఆసుపత్రిలో మరమ్మతులకు గురై మూలకు చేరిన జీపును గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేశారు. దానిని విడి భాగాలుగా చేసి వనపలోని పాతసామాన్లు కొనుగోలు చేసే దుకాణంలో విక్రయించేశారు. ఎవరు చేశారు అనేది ఇంకా బయటకు రానప్పటికీ దీని వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై చర్చ సాగుతోంది. ప్రభుత్వ వాహనం విషయమై టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ దృష్టికి పలువురు తీసుకువెళ్లడంతో సోమవారం ఆయన కొత్తూరు సామాజిక ఆసుపత్రిని సందర్శించారు. మాయమైన వాహనం (జీపు) ఎక్కడుందని, ఆ వాహనం పాత సామాన్లు కొనుగోలు చేసే దుకాణంలో ఎందుకు ఉందని, పోలీసులకు ఫిర్యాదు చేశారా లేదా అని వైద్యులను నిలదీశారు. డీసీహెచ్ఎస్‌తో సెల్‌ఫోన్‌లో మాట్లాడారు. దీనికి బాధ్యులైన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ధర్మాన కిశోర్ తెలిపారు.





## బండెనక.. బండీ

* హైవేపై నాలుగు కార్లు ఢీ
* బుడుమూరు సమీపంలో ఘటన

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 23 (వార్త):** జాతీయ రహదారిపై లావేరు మండలం బుడుమూరు సమీపంలో సోమవారం వరుసగా ఒక దాని వెనుక ఒకటిగా వస్తున్న నాలుగు కార్లు ఢీకొన్నాయి. విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు వస్తున్న కార్లు బుడుమూరు వద్దకు వచ్చేసరికి జాతీయ రహదారి నిర్వహణ పనులు చేస్తున్నారు. నెమ్మదిగా వెళ్లాలని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీనిని ముందున్న కారు డ్రైవరు దగ్గరకు వచ్చిన తర్వాత చూసి ఒక్కసారిగా సడన్‌బ్రేక్ వేసి వాహనాన్ని నిలిపాడు. దీని వెనుక నుంచి వరుసగా వస్తున్న మరో మూడు కార్లు ఒక దాన్ని ఒకటి ఢీకొట్టాయి. పోలీసులు వచ్చి ట్రాఫిక్ నిలిచిపోకుండా తగు చర్యలు చేపట్టారు.

## ఆరుగురు సచివాలయ కార్యదర్శుల సస్పెండ్

**శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 23 (వార్త):** శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో ఆరుగురు సచివాలయ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ విశాఖ రీజనల్ డైరెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనతో సచివాలయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. సచివాలయ కార్యదర్శులు పి.సౌజన్య(మహాలక్ష్మినగర్ కాలనీ), బి.రవితేజ(అరసవిల్లి), జి.దుర్గారావు(దమ్మలవీధి), కె.శ్రీనివాసరావు (కాకివీధి), కె.సాయితేజ (బాకర్‌సాహెబ్ పేట), సురేష్ కుమార్(సానా వీధి)లు కమిషనర్ అనుమతి లేకుండా సెలవుపై వెళ్లారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఆ ఆరుగురిని సస్పెండ్ చేశారని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.ప్రసాదరావు తెలిపారు.

## రోటరీనగర్‌లో డ్రైనేజీలు ఏర్పాటు చేయండి

**ఎల్ఎన్‌పేట, డిసెంబర్ 23 (వార్త):** ఎల్ఎన్‌పేట జంక్షన్‌లోని రోటరీనగర్‌లో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. సోమవారం రోటరీనగర్ కాలనీవాసులు ఎంపీడీవో పి.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈవిషయమై గ్రామసభలో కూడా పలుమార్లు దరఖాస్తు చేసుకున్నామని, ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కాలనీలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే ఉంటోందని, దీనివల్ల దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారని వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి డ్రైనేజీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# దేశం గర్వపడేలా సేవలందించండి

* కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు * వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు ఎంపికైన 664 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత * ఉత్తరాంధ్ర నుంచి అత్యధిక మంది ఉద్యోగాలు సాధించడంపై హర్షం

**శ్రీకాకుళం, డిసెంబర్ 23(వార్త):** ఉద్యోగాలు సాధించేందుకు చూపిన శ్రమ, అంకితభావం.. సర్వీసులోనూ చూపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ దేశం గర్వపడేలా సేవలందించినప్పుడే ప్రగతి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి రోజ్‌గార్ మేళాలో వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు ఎంపికైన 664 మంది ప్రతిభావంతులకు నియామక పత్రాలను విశాఖపట్నంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేశారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, సీఐఎస్ఎఫ్ డీఐజీ ఎం.అపరాజిత తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి త్రివిధ దళాల్లో సేవలందించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అత్యధిక మంది యువత ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత నియామకాల్లో సీఏపీఎఫ్, పోస్టల్, రైల్వే, బ్యాంకింగ్ తదితర కేంద్ర కొలువులు సాధించిన వారిలో ఉత్తరాంధ్రకు చెందిన వారే ఎక్కువ మంది ఉండటంపై హర్షం వ్యక్తం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా సామాజిక, ఆర్థిక ప్రగతికి తోడ్పడవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయనకు సాయుధ దళాలతో గౌరవ స్వాగతం పలికారు.



# రాష్ట్ర పండుగగా.. రథసప్తమి

* ప్రతీ పాస్‌పై క్యూఆర్ కోడ్ తప్పనిసరి * భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయండి
* స్వామి వారికి ఇన్‌చార్జీ మంత్రిచే పట్టువస్త్రాలు
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 23(వార్త):** అరసవిల్లి రథసప్తమి రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తితో కలసి సమీక్షించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ముందుగా రథసప్తమి వేడుకలకు సంబందించి చేపట్టనున్న పనులపై నివేదిక సమర్పించారు. మంత్రి మాట్లాడుతూ స్వామి వారికి పట్టు వస్త్రాలు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు చేతులపై అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రథసప్తమికి రెండు రోజుల ముందునుండే కార్యక్రమాలు నిర్వహించాలని, ఆలయానికి రంగులు వేయాలన్నారు. డిసిఎంఎస్ కార్యాలయం నుండి మూడు లైన్లలో దర్శనానికి ఏర్పాటు చేయాలని, ప్రతీ పాస్‌పై క్యూఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. డోనర్లు, ఐదువందల టికెట్, ఉచిత దర్శనం వారికి డిసిఎమ్ఎస్ నుండి, విఐపిలకు ఆలయ ముఖద్వారం నుండి ప్రవేశం కల్పించాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు సిద్ధం చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలన్నారు. పార్కింగ్ ముందుగా మూడు ప్రాంతాలు గుర్తించాలన్నారు. కేశ ఖండనశాల ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న షాప్‌లు తొలగించాలని దానికి సంబంధించిన అనుమతులు తెప్పించడానికి చర్యలు చేపడతామన్నారు. దేవాలయానికి డొనేషన్ ఇచ్చిన వారు జనవరి 5 వ తేదీ లోగా కోవెల కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి మాత్రమే డోనర్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. వారికి మాత్రమే దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. పట్టణంలో ముఖ్యమైన కూడలల్లో పూర్తి స్థాయిలో దీపాలంకరణ చేయాలన్నారు. వేడుకలు ప్రశాంతంగా సజావుగా జరగాలని అధికారులకు సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులకు దర్శనం చేసుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గత అనుభవాల దృష్ట్యా లోపాలను సవరించుకుంటూ వేడుకలు విజయవంతంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. పక్కాగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. త్రాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ప్రతీ 300, 400 మీటర్లకి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మందుగుండు సామాగ్రి సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ అప్పారావు, ఆర్ డి ఓ సాయి ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.మీనాక్షి సంబంధిత శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Shaik Sahid, printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Working Editor: Chowdari Pramod, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546